క్లుప్తంగా

కాంగ్రెస్ సేవాదళ్ కో ఇన్‌చార్జ్‌గా ప్రమీల



మిర్యాలగూడ టౌన్ : కాంగ్రెస్ సేవాదళ్ నల్లగొండ పార్లమెంట్ కో ఇన్‌చార్జ్ పట్టణానికి చెందిన ఉబ్బలపల్లి ప్రమీలను నియమిస్తూ ఆ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ సోమవారం ఉత్తర్వులను జారీ చేశారు. అనంతరం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నల్లగొండ లోక్‌సభ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపునకు తనవంతు కృషిచేస్తానన్నారు. తన ఎన్నికకు అన్ని విధాలుగా సహకరించిన జిల్లా మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కేతావత్ శంకర్‌నాయక్‌లకు ఆమె ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

దళిత హక్కుల పోరాట సమితి కన్వీనర్ల ఎన్నిక


వలపట్ల వెంకన్న


జిల్లా సుదీర్

మిర్యాలగూడ అర్బన్ : దళిత హక్కుల పోరాట సమితి నియోజకవర్గ కన్వీనర్‌గా వలపట్ల వెంకన్న, కో కన్వీనర్‌గా జిల్లా సుదీర్‌లను సోమవారం పట్టణంలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో ఏకగ్రీవంగా ఎనుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు జరుగుతున్న అన్యాయాలపై దళిత హక్కుల పోరాట సమితి ముందుండి పోరాడుతుందన్నారు. తమ ఎన్నికకు సహకరించిన ఆ సంఘం జిల్లా, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

పల్లె ప్రకృతి వనంలో చెట్లు దగ్ధం

త్రిపురారం : మండలంలోని బాబుసాయి పేట గ్రామంలో మండల ప్రజా పరిషత్ పాఠశాలకు సమీపంలో ఉన్న పల్లె ప్రకృతి వనంలో చెట్లు సోమవారం పాక్షికంగా దగ్ధమైన అయిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. పల్లె ప్రకృతి వనానికి సమీపంలో ఉన్న పొలాల్లో వరికోత అనంతరం గడ్డికి రైతులు నిప్పు పెట్టడం వల్లనే గాలికి మంటలు పల్లె ప్రకృతి చెట్లకు అంటుకొని చెట్లు కాలిపోయాయన్నారు. వెంటనే సమాచారం తెలుసుకున్న గ్రామ పంచాయతీ సిబ్బంది ట్యాంకర్ ద్వార నీటిని తెచ్చి మంటలు ఆర్పారు. పక్కనే పాఠశాల భవనాలు ఉండడంతో పాఠశాల భవనాలకు పెద్ద ప్రమాదం తప్పింది.

ఆర్థిక సాయం అందజేత


నగదు అందజేస్తున్న పాండురంగారెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): ఇంటర్‌లో తక్కువ మార్కులు వచ్చాయని ఆత్మహత్యకు పాల్పడ్డ మండలంలోని సుంకిశాలతండాకు చెందిన గీతాంజలి కుటుంబసభ్యులను బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి సోమవారం పరామర్శించారు. ఆమె తల్లిదండ్రులు హనుమంతు–జ్యోతిలకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బుర్రి రాంరెడ్డి, కూన్‌రెడ్డి సంతోష్‌రెడ్డి, అబ్దుల్ కరీం, వెంకటేశ్వర్లు, కేవీటీ తదితరులు పాల్గొన్నారు.

వైద్యవృత్తి ఎంతో పవిత్రమైంది


అన్నమ్మ దంపతులను సత్కరిస్తున్న డీఎంహెచ్‌ఓ కొండల్‌రావు

నల్లగొండ టౌన్ : వైద్యవృత్తి ఎంతో పవిత్రమైందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ అన్నిమళ్ల కొండల్‌రావు అన్నారు. సోమవారం కొండమల్లెపల్లి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ అన్నమ్మ ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని స్థానికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నమ్మ లూర్దురాజు దంపతులను సన్మానించి మాట్లాడారు. ఏఎన్ఎంగా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా అన్నమ్మ కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ఎంతోమందికి ప్రాణాలు పోసిందన్నారు. ఆమె చేసిన సేవలను ఎప్పటికి మరవలేమన్నారు. ఈ కార్యక్రమంలోడిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, డాక్టర్ అరుంధతి, డాక్టర్ కళ్యాణ్‌చక్రవర్తి, డీఐఓపద్మ, డాక్టర్ రూపిక ,ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి, మొగరాల శ్రీనివాస్, బిక్షం, నర్సింహ్మాచారి, మధు, అంజయ్యగౌడ్, మనోజ్‌రెడ్డి, జమాలుద్దీన్, మేరీ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తాం

- సాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి


పెద్దవూర : కాంగ్రెస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, తదితరులు

పెద్దవూర : అర్హులైన ప్రతీ రైతుకు ఆగస్టు 15 తేదీలోగా రూ.2లక్షల రుణమాఫీ చేసి తీరుతామని ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి సోమవారం మాజీ జెడ్పీ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు సాధ్యమన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కర్నాటి మునిరెడ్డి, ఆర్‌ఎస్‌ఎస్ అధ్యక్షుడు బోయ నరేందర్‌రెడ్డి, వల్లెం శేఖర్‌రెడ్డి, ఎండీ.హైమద్‌అలీతో పాటు 50 మందికి పైగా కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శంకర్‌నాయక్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, భగవాన్‌నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పబ్బు యాదగిరిగౌడ్, వినయ్‌రెడ్డి, ఊరె వెంకన్న, వెంకటయ్య, అంజి, మల్లిఖార్జున్, కాంతయ్య పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో షరీఫ్, కర్నాటి వినోద్‌రెడ్డి, జాన్‌రెడ్డి, అస్సు, శ్రీకాంత్‌రెడ్డి ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే దేశాభివృద్ధి

మాడుగులపల్లి : కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ నల్లగొండ లోక్‌సభ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఎన్నిక ప్రచారంలో భాగంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, సాగర్ ఎమ్మెల్యే కుందూర్ జైవీర్‌రెడ్డితో కలిసి రోడ్డు షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయమన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే ఈ ఎన్నికల్లో అభ్యర్థులను భారీ మెజా ర్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లయ్య, జెడ్పీటీసీ సైదులు, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, వెంకన్న ఉన్నారు.

జానారెడ్డిపై అభిమానంతోనే కాంగ్రెస్‌లో చేరా

- మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ భార్గవ్


మాట్లాడుతున్న తిరునగరు భార్గవ్

మిర్యాలగూడ : మాజీ మంత్రి కుందూరు జానారెడ్డితో తమ కుటుంబానికి ఉన్న అనుబంధం, అభిమానంతోనే తాము కాంగ్రెస్‌లోకి వెళ్లామని మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అన్నారు. సోమవారం పట్టణంలోని వాసవీభవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అప్పుడున్న పరిస్థితుల దృష్ట్యా బీఆర్‌ఎస్ పార్టీలోకి వెళ్లామన్నారు. తన 25ఏళ్ల వయస్సు నుంచే జానారెడ్డితో కార్యకర్తగా పనిచేశానని, ఆయన కుమారుడు మొదటిసారి ఎన్నికల్లో పోటీ చేస్తున్నందున బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లోకి వచ్చామన్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకత్వం నుంచి కొంతమేరా వ్యతిరేకత ఉన్నమాట వాస్తవమేనని, తాము అందరిని కలుపుకోని వెళ్తామన్నారు. 13మంది కౌన్సిలర్లతోపాటు సింగిల్‌విండో చైర్మన్, 15మంది వార్డు ఇన్‌చార్జిలతో కలిసి బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేశానని అంతేగాని పదవులు ఆశించి పార్టీ మారడం లేదన్నారు. అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా గౌరవిస్తామని, దాంతోపాటు తామందరం ఎక్కడ ఉన్నా, ఏ పరిస్థితుల్లో ఉన్నా రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం పనిచేస్తామన్నారు. స్థానిక ఎమ్మెల్యేతోపాటు పార్టీ నాయకత్వం పిలిస్తే ఎన్నికల ప్రచారానికి వెళ్తామని, లేనట్లయితే తమ అనుచరులతో కలిసి తమ వంతుగా రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. కలిసి పనిచేయడానికి తమకు ఎలాంటి అభిప్రాయబేధాలు లేవని, ఎవరి లక్ష్యమైనా అంతిమంగా రఘువీర్‌రెడ్డి గెలుపేనన్నారు. ఈ సమావేశంలో తిరునగరు నాగలక్ష్మి, ఉదయ్‌భాస్కర్, బంటు రమేష్, అమృతం దుర్గాసత్యం, గోవిందరెడ్డి, పత్తిపాటి సంజాతనవాబ్, సాధికాబేగం, ఉబ్బపల్లి వెంకమ్మ సోములు, సత్యవేణిశ్రీనివాస్, మలగం రమేష్, సలీం, మెరుగు రోశయ్య, డీసీసీబీ డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్‌ఏ ఆధ్వర్యంలో ఉచిత సమ్మర్ క్యాంప్‌లు


మాట్లాడుతున్న ఎస్‌వీటీ

దేవరకొండ : దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్(డీఎస్‌ఏ) ఆధ్వర్యంలో ఉచిత సమ్మర్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు ఆ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్‌వీటీ తెలిపారు. సోమవారం పట్టణంలోని అసోసియేషన్ భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మే 1నుంచి సమ్మర్ క్యాంపు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంప్‌లో డ్యాన్స్, కరాటే, పాలిటెక్నిక్ కోచింగ్ ఇవ్వనున్నట్లు తెలిపారు. వేసవి సెలవుల్లో ఈ క్యాంపులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి సంవత్సరం అసోసియేషన్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపులు నిర్వహించి విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. వివరాలకు సెల్:9440433985, 9603166426లో సంప్రదించాలని కోరారు.

కాంగ్రెస్‌లో చేరిక

కొండమల్లేపల్లి : మండల పరిధిలోని చింతకుంట్ల గ్రామానికి చెందిన సుమారు 30మంది యువకులు సోమవారం టీపీసీసీ మెంబర్, పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌పై నమ్మకం, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో యేకుల అంబేడ్కర్, కంభంపాటి వెంకటమ్మ, పంది రుద్రమ్మశ్రీను, శవ్వ మాదార్, శివ, వినోద్, పండు, సాయి, కార్తీక్, అనిల్,రాములు,వీన్,ఆకేశ్, రాంబాబు, వెంకటేష్ పాల్గొన్నారు.


కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న యువత

సాగునీరు అందించడంలో జిల్లా మంత్రులు విఫలం

మిర్యాలగూడ టౌన్ : సాగర్ ఆయకట్టులో పొలాలు ఎండిపోతున్నా సాగునీరు అందించడంలో జిల్లా మంత్రులు విఫలమయ్యారని బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి ఆరోపించారు. సోమవారం పట్టణంలోని రామచంద్రాగూడెంలోని ఎస్‌ఆర్‌ఆర్ ఫంక్షన్ హాల్‌లో బీజేపీ కిసాన్ సెల్ ఆధ్వర్యంలో రైతు సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సాగర్ డ్యాంలో నీరు ఉన్నప్పటికీ సాగునీటిని విడుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్‌ఎస్ దుకాణం బంద్ అవుతుందని, కాంగ్రెస్ ప్రజలు ఎవరూ నమ్మే స్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రుణమాఫీ, రైతు బంధు, కౌలు రైతులకు రూ15వేలు, మహిళలు రూ.2500 ఇలాంటి హామీలతో ప్రజలను మోసం చేసిందన్నారు. దేశం బాగుపడాలంటే ఎన్నికల్లో బీజేపీకి ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జాతీ కార్యవర్గ సభ్యులు గోలి మధుసూదన్‌రెడ్డి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అంజయ్య యాదవ్,, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకట్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, పార్లమెంట్ ప్రభారీ చాడ శ్రీనివాస్‌రెడ్డి, మిర్యాలగూడ అసెంబ్లీ ప్రభారీ గోగిరెడ్డి లచ్చిరెడ్డి, సాధినేని శ్రీనివాస్‌రావు, హన్మంతరెడ్డి, సైదులు, చిలకమ్మ, నాగిరెడ్డి, అశోక్‌రెడ్డి, సీతారాంరెడి పాల్గొన్నారు.


దేవరకొండ : సమావేశంలో మాట్లాడుతున్న బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి


మిర్యాలగూడ టౌన్ : రైతు సమ్మేళనానికి హాజరైన రైతులు

బీజేపీతోనే దేశాభివృద్ధి : సైదిరెడ్డి

దేవరకొండ : భారతీయ జనతా పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. సోమవారం దేవరకొండలో నియోజకవర్గ పరిధిలోని బూత్ అధ్యక్షులు, కో–ఆర్డినేటర్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో నేడు దేశం అన్ని విధాలా అభివృద్ధి చెందిందన్నారు. త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో జిల్లాలోనే దేవరకొండ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీ రానుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇందుకు గాను ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆయన కోరారు. అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా ప్రభారీ చాడ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లాలునాయక్, కర్నాటి సురేష్, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింహ, నాయకులు రాములు, నరేందర్‌రెడ్డి, సుధాకర్, వెంకటేష్‌యాదవ్, వెంకటేష్‌యాద వ్, పులిజాల లక్ష్మీ, మల్లేష్‌నాయక్, నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

యువ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలి

నల్లగొండ టూటౌన్ : బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి గెలుపే లక్ష్యంగా వచ్చే నెల రెండో వారంలో నిర్వహించనున్న బీజేవైఎం యువ సమ్మేళనం జయప్రదం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధికారప్రతినిధి చిల్లంచర్ల అభి కోరారు. సోమవారం స్థానిక బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన బీజేవైఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసిందని, అదే బాటలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందన్నారు. ఉద్యోగాల కల్పనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీలు నిరుద్యోగులకు చేసిన మోసాలను ప్రతి యువకుడికి తెలియజేస్తామని తెలిపారు. సమావేశంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు రేవెల్లి కిరణ్, భరత్, నేరేళ్ల అజయ్, శాంతిస్వరూప్, శ్రీకాంత్, చింతరెడ్డి లోహిత్‌రెడ్డి, కడియం సైదులు, అనుముల దేవి, గోపిరెడ్డి పాల్గొన్నారు.

సోషల్ మీడియా కన్వీనర్‌గా నాగటి జోసెఫ్ మౌర్య



జోసెఫ్ మౌర్యకు నియామక పత్రాన్ని అందజేస్తున్న తాళ్లపల్లి రవి

మిర్యాలగూడ టౌన్ : మాలమహానాడు సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్‌గా నాగటి జోసెఫ్ మౌర్యను నియమిస్తూ ఆ సంఘం జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి ఉత్తర్వులను జారీ చేశారు. సోమవారం జోసెఫ్‌మౌర్యకు హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రవికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జోసెఫ్ మౌర్య మాట్లాడుతూ సంఘం బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. సంఘం ఇచ్చిన కార్యాచరణ ఉద్యమించేందుకు సిద్ధంగా ఉన్నాన్నారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ చైర్మన్ చెరుకు రామచందర్, వినోద్, దేవరకొండ డివిజన్ అధ్యక్షులు ఏకుల సురేష్, చింతపల్లి కాశీనాథ్, లలిత తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలి

- మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి


డిండి : రోడ్ షోలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి, పక్కన ఎంపీ అభ్యర్థి

డిండి, చందంపేట: రాష్ట్రంలో గాడితప్పిన కాంగ్రెస్ ప్రభుత్వానికి లోక్‌సభ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పిలుపునిచ్చారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారం సందర్భంగా సోమవారం డిండి, చందంపేట, నేరెడుగొమ్ము మండల కేంద్రాల్లో నిర్వహించిన రోడ్ షోలలో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో అందించిన సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, జేబుదొంగలా వ్యవహరిస్తే, జిల్లా మంత్రి కోమటిరెడ్డి ఎవరో పెళ్లికి కుక్కల హడావుడి అన్నట్లుగా వ్యవహరిస్తారని ఎద్దేవా చేశారు. రైతుబీమా అందించడంతోపాటు రూ.2లక్షల రుణమాఫీని వెంటనే చేయాలన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో కరెంటు కోతలు ఎక్కువయ్యాయని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే బీఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమని పేర్కొన్నారు. దేవరకొండ, మునుగోడు ప్రాంతాల సాగు, తాగునీటి అవసరాలు తీర్చేందుకే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించి డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసే వరకు ఉద్యమిస్తామన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్, రాష్ట్ర నాయకులు రమేష్‌నాయక్, బీల్యానాయక్, ఎంపీపీ సునీతాజనార్దన్‌రావు, ఆయా మండలాల నాయకులు ఆర్‌వీఆర్, జహంగీర్, గిరమోని శ్రీను, బి.తిర్పతయ్య, సురేష్, జయవర్ధన్, రషీదు, జైపాల్, మొహినొద్దీన్, సుధీర్ రెడ్డి, గోసుల శివ, ముక్కమల్ల చిన్న బాలయ్య, ఆరెకంటి రాములు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పిస్తాం


పోలింగ్ బూత్‌ను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

మిర్యాలగూడ టౌన్ : పోలింగ్ బూత్‌ల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ అన్నారు. సోమవారం పట్టణంలోని గాంధీపార్క్ ప్రాథమికోన్నత పాఠశాల, ఎంపీడీఓ కార్యాలయంలో పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. మున్సిపాలిటీలోని మండల పరిషత్ ఆవరణలో నాలుగు పోలింగ్ కేంద్రాలున్నాయని, గాంధీ పార్క్ ప్రాథమికోన్నత పాఠశాలతో పాటు మరికొన్ని కేంద్రాలను పరిశీలించగా విద్యుత్ సౌకర్యం, టాయిలెట్స్ వంటివి లేవని, వాటిని వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట సీనియర్ అసిస్టెంట్ శంకర్, భరద్వాజ్, పోషయ్య తదితరులున్నారు.

మే డే ఉత్సవాలను విజయవంతం చేయాలి


మిర్యాలగూడ అర్బన్ : వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న కార్మిక సంఘాల నాయకులు


చింతపల్లి : పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఏఐటీయూసీ నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : మే డే ను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పట్టణంలోని మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద మే డే వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. కార్మికులందరూ మే డేలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు జిల్లా యాదగిరి, వల్లంపట్ల వెంకన్న, హఫీజ్, రసూల్, భాషా, జానయ్య, నజీర్, సలీం, జానీ పాల్గొన్నారు.

చింతపల్లి : గ్రామాల్లో మే డే ఉత్సవాలను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని కుర్మేడులో మే డే ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. సంఘటిత, అసంఘటిత రంగాల్లో పని చేస్తున్న కార్మికులకు కనీస సౌకర్యాలు, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలన్నారు. మే డే ఉత్సవాల్లో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని పతాకాలను ఆవిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు శంకర్, శ్రీకాంత్, జనార్దన్, శేకర్, సైదులు, రాజు, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

రూ.1.20లక్షల నగదు సీజ్

కొండమల్లేపల్లి : ఎన్నికల కోడ్ నేపథ్యంలో సోమవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో చేపట్టిన వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా శ్రీనివాస్ అనే వ్యక్తి నుంచి రూ.1.20లక్షల నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు. ఈ తనిఖీలలో కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, బాలాజీ సిబ్బంది పాల్గొన్నారు.


నగదు సీజ్ చేస్తున్న ఎస్ఐ రామ్మూర్తి

రిజర్వేషన్ల పెంపు కాంగ్రెస్‌తోనే సాధ్యం


సమావేశంలో మాట్లాడుతున్న కైలాస్‌నేత

మిర్యాలగూడ : కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రిజర్వేషన్ల శాతాన్ని పెంచుతుందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత అన్నారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీజేపీ ప్రభుత్వం వస్తే రిజర్వేషతో పాటు రాజ్యాంగాన్ని మారుస్తారన్నారు. రిజర్వేషన్లను, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలంటే ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. నల్లగొండ జిల్లాలో బీఆర్‌ఎస్ ఉనికి కోల్పోయిందని, బీజేపీకి డిపాజిట్లు కూడా దక్కవన్నారు. నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత అన్నారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింగ్ వెంకటేశ్వర్లు, ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్, పార్లమెంట్ ఇన్‌చార్జి మెరుగు శ్రీనివాస్, నాయకులు అవుల బక్కారెడ్డి, ఇమ్రాన్, చాంద్‌పాషా, పోలగాని వెంకటేష్‌గౌడ్, వెంకటేశ్వర్లు, పుల్లయ్య పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ పట్టదా?

పెద్దవూర : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో దేశం యావత్తు ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చి నెల రోజులు అవుతున్నా మండల కేంద్రంలో మాత్రం కోడ్ అమలు కావడం లేదు. రాజకీయ నాయకుల విగ్రహాలు, పార్టీల దిమ్మెలు, జెండాలకు ముసుగులు తొడగాల్సి ఉంది. కానీ పెద్దవూర మండల కేంద్రంలో జడ్చర్ల–కోదాడ జాతీయ రహదారిపై ప్రధాన సెంటర్‌లో బీఆర్‌ఎస్ జెండాకు మాత్రమే ముసుగు తొడిగి మిగిలిన జెండాలను వదిలేశారు. దీంతో పెద్దవూరలో ఎన్నికల కోడ్ ఉల్లంఘన జరిగిందని, కోడ్ పట్టదా అని పలువురు చర్చించుకుంటున్నారు.


పెద్దవూరలో ఎగురుతున్న కాంగ్రెస్ జెండా

రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం


సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

మిర్యాలగూడ : పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు, పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డిలు అన్నారు. సోమవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, అతడి అనుచరులు కాంగ్రెస్‌లో చేరికలను నిరసిస్తూ అధిష్టానానికి తమ వేదనను విన్నవించడంతో ఆ చేరికలను రద్దు చేసినందుకు వారు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్, అర్జున్, కౌన్సిలర్లు శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్, రామకృష్ణ, జాని, జావిద్, రవినాయక్, నాయకులు జలంధర్‌రెడ్డి, వెంకన్న, శ్రీనివాస్, ఇంద్రకుమార్, యాదగిరి, ప్రసాద్, ఆరిఫ్, సలీం తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలి


మొక్కలు నాటుతున్న విద్యార్థులు

త్రిపురారం : విద్యార్థులు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని ఎంపీడీఓ సత్యప్రభ అన్నారు. సోమవారం మండలంలోని సత్యనారాయణపురంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణరాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ విద్యార్థులు ఎన్‌ఎస్‌ఎస్ ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభించారు. ఈ శిబిరం మే 05వతేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ విద్యార్థులతో కలిసి ఎంపీడీఓ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటారు. వ్యవసాయ పరిశోధన స్థానం కంపాసాగర్ హెడ్ డాక్టర్ లింగయ్య, సేద్యపు విభాగం శాస్త్రవేత్త చంద్ర శేఖర్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సుమాలిని, డాక్టర్ మీనా, డాక్టర్ రంజిత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ రాజకీయాల కోసమే టీజేఎస్ ఏర్పాటు

నల్లగొండ రూరల్ : రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయాల కోసమే తెలంగాణ జనసమితి పార్టీ ఏర్పాటు చేసినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గోపాల్ రెడ్డి అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సోమవారం జెండా ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో నిరుద్యోగ సమస్య పరిష్కారమైతదని భావిస్తే కేసీఆర్ కటుంబ సభ్యులకే అన్ని వనరులు దక్కాయని తెలిపారు. గత ఆరేళ్లు ప్రజా సమస్యలపై తెలంగాణ జన సమితి నిరంతరం పోరాటం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగేశ్వర్ రావు, క్రాంతి, జగన్నాథం, కిరణ్, వీరానాయక్, అంజనేయులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జాతరలు తెలంగాణ సంస్కృతికి ప్రతీక


పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : జాతరలు తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాలకు ప్రతీకలని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. సోమవారం మిర్యాలగూడ మండలంలోని గూడూరు గ్రామంలో కొలువైన గంగ దేవమ్మ అమ్మవారి జాతరలో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, అన్నభీమోజు నాగార్జునచారి, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, మట్టపల్లి సైదులుయాదవ్, కంపసాటి శ్రీనివాస్, చిమట మల్లయ్య, రవి, పాపారావు, కంపసాటి మధుసూదన్, ముసలయ్య తదితరులు పాల్గొన్నారు.